
శివ్వంపేట: గోమారంలో రాఖీ కడుతున్న అక్కాచెల్లెళ్లు

చేగుంటలో రాఖీలు కట్టుకుంటున్న కుటుంబ సభ్యులు

చిన్నశంకరంపేట: తమ్ముడికి రాఖీ కడుతున్న అక్క

మెదక్ మున్సిపాలిటీ: వైస్ చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్, సోదరులకు రాఖీలు కడుతున్న సోదరీమణులు

నీకు నేను.. నాకు నువ్వు

కేటీఆర్‌కు రాఖీ కడుతున్న పద్మాదేవేందర్‌రెడ్డి

కలెక్టర్ రాహుల్‌రాజ్‌కు రాఖీ కడుతున్న చిన్నారులు

నిజాంపేట: జంధ్యాల పున్నమి వేడుకల్లో పద్మశాలీలు

వెల్దుర్తిలో అన్నలకు రాఖీలు కడుతున్న చెల్లెళ్లు

- ఆత్మీయతకు ప్రతిబింబం రక్షాబంధన్
- కలెక్టర్‌కు రాఖీ కట్టిన బాలికలు
- జిల్లాలో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు
- పలుచోట్ల జంధ్యాల పున్నమి వేడుకలు

పెద్దశంకరంపేట: సామూహిక యజ్ఞోపవేతం

మెదక్, (నమస్తే తెలంగాణ)/మెదక్ మున్సిపాలిటీ/నిజాంపేట/వెల్దుర్తి/రామాయంపేట/ మెదక్ రూరల్/ చేగుంట/ పెద్దశంకరంపేట/ చిన్నశంకరంపేట, ఆగస్టు 19: అన్నాచెల్లెళ్ల అనుబంధం, అనురాగానికి ప్రతీక రాఖీపౌర్ణమి. తోబుట్టువులకు ఆడపడుచులు రాఖీ కట్టి తమ అనుబంధాన్ని పంచుకున్నారు. రక్షా బంధం అంటే అన్నాదమ్ముళ్లకు, అక్కాచెల్లెళ్లు ప్రేమ సూచికంగా రాఖీ కడుతూ వారు మహోన్నతమైన స్థాయికి ఎదగలాని కోరుకుంటారు. రాఖీ కట్టి నోటిని తీపి చేసి అక్కా చెల్లెళ్లు అన్నదమ్ముళ్ల ఔనత్యాన్ని చాటుకున్నారు. సోమవారం జిల్లా వ్యాప్తంగా రాఖీ పండుగను ఘనంగా జరుపుకొన్నారు. రాఖీ పౌర్ణిమను పురస్కరించుకుని తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు పార్టీ జిల్లా అధ్యక్షురాలు పద్మాదేవేందర్ రెడ్డి రాఖీ కట్టి శుభకాంక్షలు తెలిపారు. కలెక్టర్ కార్యాలయంలో మెదక్ బాలసదనం బాలికలు కలెక్టర్ రాహుల్ రాజ్‌కు రాఖీకట్టారు. నిజాంపేట మండలంలోని నందిగామలో జంధ్యాల పున్నమి వేడుకలు నిర్వహించారు.

మెదక్ రూరల్: రాఖీ కడుతున్న చిన్నారులు

నాడు జలకళ... నేడు వెలవెల

గతేడాది నిండుకుండలా శివ్వంపేట పెద్దచెరువు

కొద్దిపాటి నీటితో వెలవెలబోతున్న పెద్దచెరువు

శివ్వంపేట, ఆగస్టు 19: వర్షాకాలం చివరిదశకు వచ్చినా వర్షాలు లేకపోవడంతో శివ్వంపేట పెద్దచెరువులో నీరు లేక వెలవెలబోయింది. గతేడాది ఇదే సమయానికి రెండు నుంచి మూడు సార్లు చెరువు అలుగుపారింది. అప్పుడు స్థానిక సర్పంచ్‌తో పాటు పాలకవర్గం, రైతులు గంగమ్మకు కొబ్బరికాయలు కొట్టారు. ఈ యేడు వర్షాలు లేక పెద్దచెరువు బోసిపోయినట్టు కనిపిస్తుంది. మండలంలో దాదాపు అన్ని చెరువుల పరిస్థితి ఇలాగే ఉంది.

మున్సిపల్ చైర్మన్‌కు రాఖీ కడ్తున్న ఏఎంసీ దంపతులు

రామాయంపేట మహంకాళి మార్కెట్‌లో సందడి

సత్వరమే సమస్యలు పరిష్కరించాలి

కౌడిపల్లిలో వంటలు పరిశీలిస్తున్న కలెక్టర్ రాహుల్‌రాజ్

మెదక్ ప్రజావాణిలో ఫిర్యాదులు స్వీకరిస్తున్న కలెక్టర్

- ప్రజావాణిలో 63 దరఖాస్తులు స్వీకరణ
- కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్, ఆగస్టు 19 (నమస్తే తెలంగాణ): ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజావాణిలో అర్జీలు స్వీకరిస్తున్నామని, సత్వరమే సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్ రాహుల్‌రాజ్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుంచి 63 దరఖాస్తులు స్వీకరించారు. పంట రుణమాఫీ-22, ధరణి - 19, పింఛన్- 4, ఇతర సమస్యలు-22, మొత్తం -63 దరఖాస్తు వచ్చాయి. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణికి వచ్చే ఫిర్యాదుదారుల సమస్యలు సావధానంగా పరిశీలించి, పరిష్కారం దిశగా కృషి చేయాలన్నారు.

తునికి గురుకులంలో కలెక్టర్ తనిఖీ

కౌడిపల్లి, ఆగస్టు 19: తునికి జ్యోతి బా పూలే గురుకుల పాఠశాలలో కలెక్టర్ రాహుల్‌రాజ్ తనిఖీ చేశారు. పాఠశాల పరిసరాలను పరిశీలించారు. విద్యార్థుల సమగ్రాభివృద్ధికి పటిష్ట చర్యలు చేపట్టాలని, తరగతి గదులు, వంటగది, భోజనశాల, డార్మెంటరీలను తనిఖీచేశారు. అనంతరం విద్యార్థులతో పాఠశాల స్థితిగతులు, తల్లిదండ్రులతో మాట్లాడి ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించాలన్నారు.

పలువురు తహసీల్దార్ల బదిలీలు

శివ్వంపేట తహసీల్దార్‌గా కమలాద్రి

శివ్వంపేట, ఆగస్టు 19: శివ్వంపేట తహసీల్దార్‌గా కమలాద్రి సోమవారం బాధ్యతలు చేపట్టారు. నర్సాపూర్‌లో పనిచేసిన కమలాద్రి బదిలీపై శివ్వంపేటకు వచ్చారు. శివ్వంపేటలో మూడేండ్లు పనిచేసిన తహసీల్దార్ శ్రీనివాస్‌చారి బదిలీపై మెదక్ కలెక్టరేట్‌కు వెళ్తున్నట్లు సమాచారం.

వెల్దుర్తి తహసీల్దార్‌గా కృష్ణ

వెల్దుర్తి, ఆగస్టు 19: వెల్దుర్తి తహసీల్దార్‌గా కృష్ణ బా ధ్యతలు చేపట్టా రు. గత తహసీల్దా ర్ తులసీరాం టేక్మాల్‌కు బదిలీ అయ్యారు.

పాపన్నపేట తహసీల్దార్‌గా సతీశ్

పాపన్నపేట, ఆగస్టు 19: పాపన్నపేట తహసీల్దార్‌గా సతీశ్‌ను ని యమిస్తూ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఇక్కడ పని చేసిన లక్ష్మణ్‌బాబు మెదక్‌కు బదిలీ అయ్యారు.

నర్సాపూర్ తహసీల్దార్‌గా శ్రీనివాస్

నర్సాపూర్,ఆగస్టు 19: నర్సాపూర్ తహసీల్దార్‌గా కె.శ్రీనివాస్ బాధ్యతలు చేపట్టారు. మెదక్ నుంచి నర్సాపూర్ తహసీల్ కార్యాలయానికి బదిలీపై వచ్చారు. నర్సాపూర్‌లో పనిచేసిన కమలాద్రి శివ్వంపేటకు బదిలీ అయ్యారు.

అల్లాదుర్గం తహసీల్దార్‌గా మల్లేశం

అల్లాదుర్గం, ఆగస్టు 19: అల్లాదుర్గం తహసీల్దార్‌గా మల్లేశం బాధ్యతలు చేపట్టారు. అల్లాదుర్గం తహసీల్దార్‌గా విధులు నిర్వహించిన సతీశ్ పాపన్నపేటకు బదిలీపై వెళ్లారు. మెదక్ కలెక్టరేట్ నుంచి మల్లేశం అల్లాదుర్గంకు బదిలీపై వచ్చారు.

గుండెపోటుతో వ్యక్తి మృతి

నర్సాపూర్, ఆగస్టు 19: మండలంలోని కాగజ్‌మద్దూర్ గ్రామంలో రాఖీ పండుగ రోజు విషాదం జరిగింది. కాగజ్‌మద్దూర్ గ్రామానికి చెందిన బోగ దశరథ్(50)కు ముగ్గురు అక్కలు, ఒక చెల్లెలు. సోమవారం దశరథ్ ఉన్నట్టుండి గుండెపోటుతో కుప్పకూలి మృతి చెందాడు. సోదరుడికి రాఖీ కడదామని బయలుదేరిన అక్కాచెల్లెళ్లకు ఈ వార్త తెలియగానే గుండెలు పగిలేలా రోదించారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్ సోదరుడు దశరథ్ కావడంతో పలువురు నాయకులు ఆ కుటుంబాన్ని పరామర్శించారు.

డివైడర్‌ను ఢీకొట్టిన లారీ

రామాయంపేట, ఆగస్టు 10: బైకును తప్పించబోయి డివైడర్‌ను లారీ ఢీకొన్న ఘటన రామాయంపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో సోమవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలోని మెదక్ చౌరస్తా అంబేద్కర్ విగ్రహం వద్ద ముందుగా వెళ్తున్న బైక్‌ను తప్పించబోయి లారీ డివైడర్‌పైన నిలిచిపోయింది. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని జేసీబీతో లారీని తొలిగించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★Medical Boxలు Delivery ఇవ్వడం కోసం Delivery Boys కావలెను. Narayanakhed, Sangareddy, Medak, Ramayampet, Siddipet, Koudipally మరియు Zaheerabad ఈ ప్రాంతాలలో Work చేయుటకు Delivery Boys కావలెను. సంప్రదించవలసిన సెల్ నెం. 9652972367, 8143548977.
NTZ-340147

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-325790-All

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

రైతులందరికీ పంట రుణమాఫీ చేయాలి

పాపన్నపేట, ఆగస్టు 19: ప్రతి రైతుకూ పంట రుణమాఫీ చేయాలని టీపీటీఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు హీరాలాల్ విజ్ఞప్తి చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రావడంలో ఉద్యోగుల పాత్ర కీలకమన్న విషయాన్ని ప్రభుత్వ పెద్దలు మర్చిపోవద్దన్నారు. ఉద్యోగులకు పంట రుణమాఫీ చేయకుంటే ప్రభుత్వంపై వ్యతిరేక భావం ఏర్పడుతుందని, దీంతో ఇబ్బందులు తప్పవన్నారు.

రైతులను మోసం చేయవద్దు

చిన్నశంకరంపేట, ఆగస్టు 19: అర్హులైన ప్రతి రైతుకూ రూ.2 లక్షల పంట రుణమాఫీ చేయాలని రాష్ట్ర రైతు రక్షణ సమితి మెదక్ జిల్లా గౌరవ అధ్యక్షుడు మొగులయ్య డిమాండ్ చేశారు. రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తున్నదన్నారు. మూడు విడతలుగా రుణమాఫీ చేసినా సగం మందికి కూడా మాఫీ కాలేదన్నారు.

రైతుల సందేహాలు నివృత్తి చేయాలి

రామాయంపేట వ్యవసాయ శాఖ కార్యాలయంలో గ్రీవెన్స్ సెల్

రామాయంపేట, ఆగస్టు 19: పంట రుణమాఫీలో సందేహాలుంటే గ్రీవెన్సు సెల్‌లో నివృత్తి చేసుకోవాలని ఏవో రాజ్‌నారాయణ అన్నారు. సోమవారం గ్రీవెన్స్‌సెల్‌లో రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ ప్రభుత్వం మూడు విడతల్లో రూ.2 లక్షల రుణమాఫీ చేసిందన్నారు. ఒక్కో కుటుంబానికి మాత్రమే రుణమాఫీ వర్తిస్తుందన్నారు. కార్యక్రమంలో ఏఈవోలు సాయికృష్ణ, రాజు నాయక్, రాజు ఉన్నారు.

రుణమాఫీ సందేహాలను స్వీకరించాలి

-జిల్లా వ్యవసాయధికారి గోవింద్

మెదక్, ఆగస్టు19: రైతులకు పంట రుణమాఫీపై ఉన్న సందేహాలు, విజ్ఞప్తులను మండల వ్యవసాయ అధికారులు స్వీకరించాలని జిల్లా వ్యవసాయాధికారి గోవింద్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పంట రుణమాఫీకి సంబంధించిన సమస్యలపై జిల్లా వ్యవసాయాధికారి మాట్లాడుతూ మండల వ్యవసాయాధికారులు రేపటినుంచి ఉదయం 10 నుంచి సాయంతం 5గంటల వరకు తప్పనిసరిగా కార్యాలయాల్లో ఉండి పంట రుణమాఫీపై రైతుల విజ్ఞప్తులు స్వీకరించాలని ఆదేశించారు. పంట రుణమాఫీకి సంబంధించిన ఆధార్ మిస్ మ్యాచ్, ఫ్యామిలీ గ్రూప్ ఇన్ అగ్రికల్చర్ పాసుబుక్‌కు సంబంధించిన కరెక్షన్ చేయాల్సిన విధానం ఇంకా రుణమాఫీ సైట్‌లో రాలేదని తెలిపారు. అప్పటి వరకు ఆధార్ కార్డు, పట్టాదారు పాస్ పుస్తకం వివరాలు సేకరించి ప్రత్యేక రిజిస్టర్‌లో నమోదు చేసుకోవాలని తెలిపారు. ఆన్‌లైన్‌లో కరెక్షన్‌కు సంబంధించిన విధానం వచ్చినప్పుడు వెంటనే పంట రుణమాఫీకి అర్హులైన రైతుల వివరాలు తెలుపుతామని పేర్కొన్నారు.

బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే కొత్త పరామర్శ

చేగుంట, ఆగస్టు 19: బీఆర్ఎస్ చేగుంట పట్టణాధ్యక్షుడు ఎర్ర యాదగిరి మాతృమూర్తి రెండు రోజుల క్రితం మృతి చెందింది. విషయం తెలిసిన దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి బాధిత కుటుంబాన్ని సోమవారం పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట పార్టీ మండల అధ్యక్షుడు నారాయణరెడ్డి, మాజీ జడ్పీటీసీ శ్రీనివాస్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్, సొసైటీ వైస్ చైర్మన్ పట్నం తానీషా, సోమ సత్యనారాయణ, జర్నాల్‌సింగ్ ఉన్నారు.

ఘనంగా ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం

రామాయంపేట, ఆగస్టు 19: ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని మండల రూరల్ ఫొటోగ్రఫీల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఫొటోగ్రఫీ సృష్టికర్త యూఎస్ జాక్విన్ మాండ్ డాగురె చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు రొయ్యల హరికుమార్, మాజీద్, యాదగిరి, సర్దార్ సింగ్, స్వామి, మల్లేశం, వినోద్, శివ, రాజ్‌కుమార్, శ్రీకాంత్, రామకృష్ణ పాల్గొన్నారు.

భారీ వర్షానికి కూలిన ఇల్లు

చిన్నశంకరంపేట, ఆగస్టు 19: మూడు రోజులుగా కురుస్తున్న వర్షానికి మండలంలోని మల్లుపల్లి గ్రామానికి చెందిన దానబోయిన యాదమ్మ ఇల్లు కూలింది. బాధిత కుటుంబానికి ప్రభుత్వం ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

రాష్ట్రస్థాయి మహిళల ఫుట్‌బాల్ రన్నరప్‌గా మెదక్

రన్నరప్ కప్‌తో ఉమ్మడి మెదక్ జిల్లా జట్టు

మెదక్ మున్సిపాలిటీ, ఆగస్టు 19: రాష్ట్ర ఫుట్‌బాల్ ఆసోసియేషన్ ఆధ్వర్యంలో నిజామాబాద్‌లో జరిగిన మహిళల ఫుట్‌బాల్ చాంపియన్‌షిప్ పోటీల్లో రన్నరప్‌గా మెదక్ జిల్లా నిలిచింది. సోమవారం జరిగిన ఫైనల్‌లో నిజామాబాద్, మెదక్ జిల్లాలు తలపడ్డాయి. మ్యాచ్ కొనసాగుతుండగా భారీ వర్షం కురిసింది. ఈ నేపథ్యంలో ఆటకు అంతరాయం ఏర్పడింది. దీంతో ఇరుజట్ల సమక్షంలో టాస్ వేసి నిజామాబాద్ జట్టును విజేతగా ప్రకటించినట్లు ఉమ్మడి మెదక్ జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నాగరాజు తెలిపారు. గతేడాది రాష్ట్రస్థాయిలో మొదటి స్థానం సాధించిందని పేర్కొన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలోని మెదక్, సిద్దిపేట, గజ్వేల్ ప్రాంతాల క్రీడాకారులు పాల్గొన్నారు.

ఏడుపాయల్లో వైభవంగా పల్లకీసేవ

పల్లకీ సేవ నిర్వహిస్తున్న ఆలయ సిబ్బంది

పాపన్నపేట, ఆగస్టు 19: ఏడుపాయల వనదుర్గామాత సన్నిధిలో పౌర్ణమిని పురస్కరించుకుని సోమవారం పల్లకీ సేవ నిర్వహించారు. అమ్మవారి ఉత్సవ విగ్రహానికి ప్రత్యేకంగా అలంకరించి రాజగోపురం మీదుగా పల్లకీలో ఊరేగించారు. కార్యక్రమంలో ఈవో కృష్ణప్రసాద్‌తో పాటు ఆలయ సిబ్బంది భక్తులు భారీగా పాల్గొన్నారు.

బగలాముఖి శక్తిపీఠంలో మహాచండీ హవనం

బగలాముఖి శక్తిపీఠం హోమంలో పాల్గొన్న భక్తులు

శివ్వంపేట, ఆగస్టు 19: శివ్వంపేటలోని బగలాముఖి శక్తిపీఠంలో పౌర్ణమిని పురస్కరించుకుని అమ్మవారి ఉపాసకుడు బ్రహ్మశ్రీ శాస్త్రుల వెంకటేశ్వరశర్మ ఆధ్వర్యంలో సోమవారం మహాచండీ హవనం నిర్వహించారు. ఉదయం నుంచి అమ్మవారికి హరిద్రార్చన అభిషేకం, మంత్రపుష్పం, పూర్ణాహుతి పూజలు చేశారు. అనంతరం అమ్మవారి పల్లకీసేవ నిర్వహించారు. శ్రీగురుపీఠం వ్యవస్థాపకుడు శివకుమార్‌గౌడ్ అన్నదానం చేశారు. కార్యక్రమంలో శక్తిపీఠం స్థలదాత పబ్బ రమేశ్‌గుప్తా, మాజీ జడ్పీటీసీ పబ్బ మహేశ్‌గుప్తా, సూర్యం కుమార్‌గౌడ్, ప్రధాన అర్చకులు సంతోశ్ శర్మ, శాస్త్రుల వివేక్‌శర్మ పాల్గొన్నారు.

ఆధ్యాత్మికతను పెంపొందించాలి

స్వీట్లు అందజేస్తున్న సుజాత అక్కయ్య

రామాయంపేట, ఆగస్టు 19: దేశంలోనే గాక ఇతర దేశాల్లోనూ స్త్రీకి ప్రత్యేక గౌరవం ఉంటుందని బ్రహ్మకుమారీస్ సీనియర్ బెహన్‌జీ సుజాత తెలిపారు. సోమవారం మున్సిపాలిటీలోని గొల్పర్తి గ్రామంలో ఏర్పాటు చేసిన బ్రహ్మకుమారీస్ భవనంలో విలేకరులతో మాట్లాడారు. పాశ్చాత్య ధోరణితో పిల్లలు చెడిపోతున్నారని, ప్రతి మహిళ ఆధ్యాత్మిక ధోరణితో మెలగాలన్నారు. రోజూ అరగంట పాటు మెడిటేషన్ చేయాలన్నారు. కార్యక్రమంలో వెంకటేశం, సత్యనారాయణ, సుభాష్, యాదాగౌడ్, యాదగిరి ఉన్నారు.

న్యాయవాదిపై దాడి అమానుషం

నర్సాపూర్ కోర్టులో నిరసన తెలుపుతున్న న్యాయవాదులు

నర్సాపూర్, ఆగస్టు 19: కూకట్‌పల్లి కోర్టులో ప్రాక్టీస్ చేస్తున్న న్యాయవాది సంతోష్‌పై ఎస్సై జమాల్ దాడిచేయడం అమానుషమని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి తెలిపారు. సోమవారం నర్సాపూర్ కోర్టులో దాడికి నిరసనగా న్యాయవాదులు విధులు బహిష్కరించారు. నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. పోలీసులు నూతన చట్టాల నెపంతో న్యాయవాదిని అవమానపరిచి, దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ఈ ఘటనపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధానకార్యదర్శి ఆర్.శ్రీనివాస్‌రెడ్డి, సంయుక్త కార్యదర్శి ప్రభు, మాజీ అధ్యక్షుడు జి.శ్రీనివాస్‌గౌడ్, న్యాయవాదులు సత్యనారాయణ, ఏ.శ్రీనివాస్, ప్రకాశ్, స్వరూపారాణి, మధుశ్రీ శర్మ, రాజునాయక్ తదితరులు పాల్గొన్నారు.

భారతీయ సంస్కృతిని కాపాడుకోవాలి

మాట్లాడుతున్న ఆర్ఎస్ఎస్ శారీరక్ జిల్లా ప్రముఖ్ మనోజ్‌కుమార్

పెద్దశంకరంపేట, ఆగస్టు 19: భారతీయ సంస్కృతీ సంప్రదాయాలను కాపాడుకోవాలని ఆర్ఎస్ఎస్ శారీరక్ జిల్లా ప్రముఖ్ మనోజ్‌కుమార్ అన్నారు. సోమవారం సరస్వతీ శిశుమందిరంలో పర్యావరణం, కుటుంబ ప్రబోధన్, స్వదేశీ, పౌరహక్కులు అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్, మాజీ సర్పంచ్ స త్యనారాయణ, పాఠశాల కమిటీ అధ్యక్షుడు గంగాధర్, ప్రధానాచార్యుడు వారప్ప ఉన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



చేగుంట, ఆగస్టు 19: చేగుంటలోని ఎస్సీ కాలనీలో నివశిస్తున్న సిరుగోజి శివరాజమ్మ మృతి చెందింది. బాధిత కుటుంబానికి వాసవి క్లబ్ జోన్ చైర్మన్ పరంజ్యోతి సోమవారం పరామర్శించి, 50 కిలోల బియ్యం, రూ.3 వేల నగదు అందజేశారు. చైర్మన్‌తో సత్యనారాయణ, స్టాలిన్, నర్సింహులు, పొట్టి సత్యనారాయణ, దశరథ్ తదితరులున్నారు.